## అక్రమాలపై విచారణకు ఆదేశం

ఫేక్ డెత్ సర్టిఫికెట్ కలకలం




**ప్రజాపక్షం/చెన్నూరు :** బతికున్న వ్యక్తిని చనిపోయినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని ఇతరులకు కట్టబెట్టిన వ్యవహారంపై రెవెన్యూ ఉన్నతాధికారులు రహస్య విచారణ ప్రారంభించారు. రెండు రోజుల క్రితం 'ప్రజాపక్షం' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం ఈ అక్రమ మార్పిడిపై దృష్టి సారించింది. నాగపూర్ గ్రామానికి చెందిన బుడే వీరయ్యకు ఉన్న ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని కాజేసేందుకు కొందరు రెవెన్యూ అధికారులు అడ్డదారి తొక్కారు. వీరయ్య బతికుండగానే చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమిని ఇతరుల పేరిట మార్చారు. అసైన్డ్ భూమిని కేవలం వారసులకు మాత్రమే బదిలీ చేయాలనే నిబంధనను పక్కనపెట్టి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇటీవలే మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో విధులకు ఆలస్యంగా వచ్చిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మెమోలు జారీ చేసిన నేపథ్యంలో, ఇంతటి భారీ అవినీతికి పాల్పడిన చెన్నూరు రెవెన్యూ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కీలకంగా వ్యవహరించిన ఒక అధికారి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, ఆధారాలను మాయం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది బుడే వీరయ్య, బాధితుడు నన్ను బతికుండగానే చంపేసి నా భూమిని ఇతరుల పేరున మార్చారు. నేను బతికే ఉన్నానని మొరపెట్టుకుంటూ రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మేయర్ ధర్నీ మధుకర్



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనం సాగిస్తారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్నీ మధుకర్ తెలిపారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేటర్లు వనపర్తి కేత, రాజేష్ లతో కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని వివరించారు. పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న మేయర్, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులను రోడ్డున పడేస్తున్న ప్రభుత్వం




**ప్రజాపక్షం/బోధన్:** మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం రోడ్డు పాలు చేస్తుందని బోధన్ డివిజన్ కార్మిక నాయకురాలు రూప అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ మధ్యాహ్న భోజన కార్మిక సమావేశంలో మహాలక్ష్మి మందిర ఆవరణలో రూప అధ్యక్షతన నిర్వహించారు. పేద బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేసి కార్మికులు పస్తులు ఉన్న పిల్లలకు ఎంతో ఆప్యాయతతో చూసుకున్నటువంటి ఈ పథకాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తరువాత కార్మికులను రోడ్డు పాలు చేసి మీరు వంట చేసేది లేదని ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్నామనడం సరైంది కాదన్నారు. సెంట్రలైజ్ కిచెన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పి గుడి బండ లాగా కార్మికుల నెత్తిమీద పెట్టి రోడ్డు పాలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు 25సంవత్సరాల పాటు ప్రభుత్వం వారి సేవలను పేద బడుగు వర్గాల అటువంటి కార్మికులను సెంట్రలైజ్ కిచెన్ ద్వారా ఏజెన్సీలను తీసివేయడం జరుగుతుందన్నారు. కార్మికులను తీసివేయకుండా జీవోను అమలు చేయాలని, అదేవిధంగా నిత్యావసర వస్తువులు సరుకులతో పాటు ప్రమాద భీమా, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఒకవేళ ఈ సమస్యలను పరిష్కారం కాకుంటే జూన్ మొదటి వారంలో ఆందోళనకు దిగుతామన్నారు. బోధన్ డివిజన్ నాయకులు రూప ఉమా గౌస్ ఉద్దీన్, కార్మికులు, మండల బాద్యులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (ప్రెస్‌క్లబ్) లో ప్రెస్ క్లబ్ సభ్యులందరూ సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా (ప్రజా పక్షం రిపోర్టర్ జోంధాలే సునీల్,ఉపాధ్యక్షుడిగా (వెన్నెల వాక్కు రిపోర్టర్) సొన్కాంబ్లే రాహుల్,ప్రధాన కార్యదర్శిగా ముఫ్తీ రైసోద్దీన్,కార్యదర్శి(ఆంధ్రప్రభ రిపోర్టర్ )దొంతుల్వార్ రమేష్,సంయుక్త కార్యదర్శి(పోరు తెలంగాణ రిపోర్టర్)శరత్ గాయక్ వాడ్ లను ఎన్నుకున్నారు.సమస్యల పోరాటానికై ఐక్యంగా పోరాడితే తప్పకుండా సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు(సూర్య దినపత్రిక రిపోర్టర్),దుర్గాప్రసాద్,(ప్రజాదర్బార్ రిపోర్టర్) మురళిగౌడ్,తిరుపతి గౌడ్,(విజన్ ఆంధ్ర రిపోర్టర్) విజయ్,(జనతా న్యూస్ రిపోర్టర్)పి.నాగేష్,ప్రైమ్ 9 న్యూస్ రిపోర్టర్ జాదవ్ నాగేష్(ఐ న్యూస్ రిపోర్టర్)జాదవ్ పవన్(టీ.టీవి న్యూస్ రిపోర్టర్)బషీర్,అజీమ్,(అక్షర న్యూస్ పేపర్ రిపోర్టర్) సుభాష్(తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రిపోర్టర్ ) గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా వ్యవసాయ మార్కెట్..

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. పటాన్ చెరు బస్టాండ్ చౌరస్తాలో మంత్రి దామోదర్ రాజనర్సింహకు నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తదుపరి భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు దామోదర్ రాజనర్సింహ తరలి వచ్చారు. భారీ ర్యాలిలో మంత్రి దామోదర్ రాజనర్సింహకు గజ మాలలు వేసి భాణాసంచా కాల్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. భారీ ర్యాలీలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉత్సాహం నింపారు. పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యేపూరి శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్ ,డైరెక్టర్ల ప్రమాణస్వీకార ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గానికి ప్రమాణ స్వీకారం అనంతరం ఘన సన్మాన నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గానికి ఎంతో ఘన చరత్ర ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పటాన్‌చెరు రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ గా గుర్తింపు పొందిదన్నారు. 2023 అసెంబ్లి ఎన్నికల్లో కటా శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందరూ కలిసి మెలిసి పని చేయండీ పటాన్‌చెరు కాబోయే ఎమ్మెల్యే కాట శ్రీనివాస్ అని ధీమా వ్యక్తం చేశారు. పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడ్డది కార్యకర్తలేనని తెలిపారు. ఆలస్యం అయినా కాంగ్రెస్ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షమం ,విద్య వైద్య రంగాలతో పాటు మహిళా సాదికారతకు ముఖ్య మంత్రి కట్టుబడి ఉన్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాకే భిహెచ్ఈఎల్, బిడిఎల్, ఓడిఎఫ్ ఐఐటి హైదరాబాద్ తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. ఇందిరమ్మ మెదక్ ఎంపిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,రైతులు, పాల్గొన్నారు.

## సిగాచి ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు

మంత్రి గడ్డం వివేక్‌కు వినతి



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం ,సంబందిత అదికారుల ఘోర నిర్లక్ష్యం వల్ల అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నాయని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీదర్ తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పటాన్చెరు పట్టణంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలసి 2018 నుండి 2024 వరకు జరిగిన తనిఖీ నివేదికల ఆదారంగా సమగ్ర వివరాలతో కూడిన పిర్యాదును సమర్పించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీదర్ మాట్లాడుతూ సిగాచి ఇండస్ట్రీస్ గత ఏడేళ్లుగా ప్యాక్టరీ చట్టాలను నిర్లక్ష్యంగ ఉల్లంఘీస్తూ వస్తోందని పలు ఆధారాలతో వివరించారు. ముఖ్యంగా 20182021,2023 సంవత్సరాల తనిఖీలలో యంత్రాలకు భద్రతా గార్డులు లేవని స్పష్టంగా గుర్తించినప్పటికి యాజమాన్యం ఏలాంటి చర్యలు తీసుకోలేదని ప్రమాదకర రసాయనాలు ఉపయోగించే ఫ్యాక్టరీలో హాజర్ట్ అనాలిస్ నివేదికలు లేకపోవడం అత్యంత అందోళనకరమని అన్నారు. ప్రతి ఏడాది తనిఖీల్లో లోపలు బయపడుతున్నప్పటికి సంబందిత అదికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.కార్మికుల మరణాలకు బాద్యులైన సిగాచి ఇండస్ట్రీస్ యాజమాన్యంతో పాటు విధి నిర్వహణలో విఫలమైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలని ఆమాయక కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంస్థలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుని ,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని మెట్టు శ్రీదర్ గట్టిగా డిమాండ్ చేశారు.

## నిర్మల్‌లో 'జెసిఐ.. నిర్మల్ స్ఫూర్తి' ఆవిర్భావం

యువతకు నాయకత్వ దిశగా సరికొత్త వేదిక




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** యువతలో నాయకత్వ లక్షణాలను పెంపోందిస్తూ,వ్యక్తిత్వ వికాసానికి మార్గం సుగమం చేసే అంతర్జాతీయ సంస్థ జేసీఐ నిర్మల్ పట్టణంలో తన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.పట్టణంలోని హోటల్ మారుతి ఇన్‌లో 'జెసిఐ నిర్మల్ స్ఫూర్తి' పేరిట ఏర్పడిన ఈ కొత్త చాప్టర్ ఇనాగురేషన్,ఇన్స్టాలేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగిందినిర్మల్ జిల్లా యవతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందనే నమ్మకంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

### యువతలో ప్రతిభను వెలికితీయాలి

ఈవేడుకకు ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి హాజరయ్యారు.యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని,ఆ ప్రతిభను వెలికితీయడానికి జెసిఐ వంటి వేదికలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.పదవి కాదని,అది సమాజాన్ని మార్చే ఒక గొప్ప బాధ్యత అని ఆయన యువతకు ప్రేరణాత్మకంగా వివరించారు..

### నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో భాగంగా జెసి వాడేకర్ లక్ష్మణ్ జెసిఐ నిర్మల్ స్ఫూర్తి ఫౌండర్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయనతో పాటు సెక్రటరీగా జెసి.డి.విశ్వశ్రీ,ట్రెజరర్‌గా జెసి అనిల్ దూగ్గే,జూనియర్ జెసి చైర్మన్‌గా జూనియర్ జెసి ప్రీతం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గ సభ్యులుగా అల్లిడి సురేష్,జెసి గంధం సాయినాథ్,రమేష్,వెంకట్ రాకొండే, సాయి కిరణ్,గౌతం, రాజేష్, శ్రీలత బాధ్యతలు చేపట్టారు. సేవా,వ్యక్తిత్వ వికాస విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు.

### నాయకత్వ శిక్షణ,మార్గదర్శనం

జెసిఐ జోన్12 అధ్యక్షుడు జేఎఫ్ఎస్ గౌతమ్ కుమార్ జైన్,వైస్ ప్రెసిడెంట్ జేఎఫ్ఎస్ గుండం మహేందర్ హాజరై సభ్యులకు మార్గదర్శనం అందించారు.నేషనల్ ట్రైనర్ జేఎఫ్ఎం సాయి కిరణ్ బంటు నాయకత్వ నైపుణ్యాలు,కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సభ్యులకు లోతైన అవగాహన కల్పించారు.శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# ముసుగు తిసేదెప్పుడూ...దండ వేసేదెప్పుడో?

అలంకారప్రాయంగా అంబేద్కర్ విగ్రహం

**ప్రజాపక్షం/మెదక్ :** దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అవిష్కరణకు నోచుకోక మెదక్ పట్టణంలో ముసుగులోనే నిలబడి అలంకరప్రాయంగా దర్శనమిస్తుంది. మహనీయుని జయంతి సమీపిస్తున్నా ఆవిష్కరణ జరగకపోవడం ప్రజల ఆగ్రహాన్ని రగిలిస్తోంది. "ముసుగు తీసేదెప్పుడూ..? దండ వేసేదెప్పుడూ.?" అంటూ పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ముసుగులోనే ఉన్న విగ్రహం.. ప్రజాప్రతినిధులకూ, అధికారులకూ కనిపించడంలేదా? అంబేద్కర్ అంటే ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నిస్తున్నారు. రాందాస్ చౌరస్తా సమీపంలో ప్రతిష్టించిన విగ్రహం గత కొన్ని నెలలుగా ముసుగులోనే ఉండిపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అంబేద్కర్ బొమ్మ ఆవిష్కరణకు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా, అధికారుల నిర్లక్ష్యమా, అసలు కారకులెవరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం పట్టణంలో ఉన్న రెండు అంబేద్కర్ విగ్రమాలను తొలగించిన అధికారులు అదే ప్రాతంలో కొత్తగా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. మున్సిపల్ నిధులు, 1 లక్ష, బాబాసాహెబ్ సైనిక్‌దళ్, ఎంఆర్‌పిఎస్ ఆర్గనైజేషన్ దాతల సాయంతో సేకరించిన సుమారు రూ. 3.5 లక్షలు మొత్తం 4.5 లక్షల వ్యయంతో 12 అడుగుల విగ్రహాన్ని రాందాస్ చౌరస్తాలో ప్రతిష్టించినప్పటికీ ఆవిష్కరణకు మాత్రం నోచుకోలేదు. నిధుల లేక పూర్తి స్థాయి పనులు కాక విగ్రహ ఆవిష్కరణ జరగడం లేదని ఆర్గనైజేషన్ కమిటీ నాయకులు చెప్పారు. 14న అంబేద్కర్ జయంతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారా లేదా అన్న సందేహం నెలకొంది. రహదారి విస్తరణ, చౌరస్తా సుందరీకరణ, ఆధునీకరణ పేరుతోజరుగుతున్న పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజాప్రతిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు ముందుకు సాగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



మెదక్‌లో ముసుగు కప్పిన విగ్రహం నిర్లక్ష్య పాలనకు ప్రతీకగా మారిందని మేధావి వర్గం విమర్శిస్తుంది. మెదక్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించి, ఘనంగా జయంతిని నిర్వహించి ప్రజల మనో భావాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు, డిమాండ్ చేస్తున్నారు.

# 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంలా సాగాలి

రోడ్డు భద్రతపై డిజిపి శివధర్ రెడ్డి



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లా కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రస్తుతం ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం, అతి వేగం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హితవు పలికారు. 99 రోజుల ప్రమాదాల రహిత డ్రైవ్ లక్ష్యంతో రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. అనంతరం డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి డిజిపి చేతుల మీదుగా అద్దాలు పంపిణీ చేశారు.మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, సిపి అంబర్ కిషోర్ ఝా, జాయింట్ కలెక్టర్, ఏసిపిలు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ అత్యుత్తమ ప్రతిభ




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇంటర్ ఫలితాలలో ఎస్సెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు నాన్ రెసిడెన్సియల్ కళాశాలలో ఉత్తమ ఫలితాలను సాధించారని ఎస్సెస్సార్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం.మారయ్యగౌడ్ ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. ద్వితీయ సంవత్సరం పిసిలో కుందేన అఖిల్, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 869/1000 (87 శాతం ),ఓడేపు విష్ణుప్రియ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 857/1000 (86 శాతం) అత్యధిక మార్కులను సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎం.సాహితీ, బైపీసీ ప్రథమ సంవత్సరం 423/440 (96శాతం), కౌసర్ ఎంపీసీ 422/470 (90 శాతం) ఓకేషనల్ లో కాలూరి ప్రణీత్‌కుమార్ ఎంఎల్‌టి ప్రథమ సంవత్సరం 474/500 (95 శాతం), గోర్కంటి మమత ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్) ప్రథ సంవత్సరం 443/500 (89 శాతం) ఎంఎల్‌టిలో అబ్దుల్ నబీర్ ఎంఎల్‌టి ద్వితీయ సంవత్సరం 960/1000 (96 శాతం) ఆర్బియా నాజ్ ఎంఎల్‌టి ద్వితీయ సంవత్సరం 954/1000 (95 శాతం) రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా ఎస్సెస్సార్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్యగౌడ్ విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువు కొనసాగించాలని అందుకు తమ సంస్థ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. నాన్‌రెసిడెన్సియల్ కళాశాలలో రాష్ట్ర, జిల్లాస్థాయి మార్కులను సాధించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సెస్సార్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్యగౌడ్, డైరెక్టర్ ఎం.హర్షిత్‌గౌడ్, ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, అధ్యాపక బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాకతీయ విజయ ధంకా..

- ఇంటర్ సెకండ్‌ఇయర్‌లో ఎంపిసిలో స్టేట్ ఫస్ట్
- బైపిసిలో స్టేట్ థర్డ్ ర్యాంకుల ప్రభంజనం
- ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ రెండవ ర్యాంకు,
- జిల్లా మొదటి ర్యాంకు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇంటర్ ఫలితాలలో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు విజయధంకా మోగించారు. ఇంటర్ సెకండియల్‌లో ఎంపీసీలో స్టేట్ మొదటి ర్యాంకు బైపీసీలో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు సాధించారని మొదటి సంవత్సరం ఎంపీసీలో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు, జిల్లా మొదటి ర్యాంకు, బైపీసీలో స్టేట్ ర్యాంకులతో మరోసారి కాకతీయ రికార్డు సృష్టించిందని కాకతీయ విద్యాసంస్థల చైర్‌పర్సన్ సిహెచ్.విజయలక్ష్మి తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 2026 ఇంటర్ ఫలితాలలో కాకతీయ విద్యార్థులు రాష్ట్రస్థాయి మొ టి, 3వ, 4వ, 6వ ర్యాంకులే కాకుండా మరెన్నో స్టేట్ ర్యాంకులు సాధించారన్నారు. ఇంతటి అద్భుతమైన ఫలితాల వెనుక నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థుల శ్రమ తల్లిదండ్రుల ప్రోత్సాహం అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందని ఈ ఫలితాలకు కారణమైన ప్రతిఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు. కాకతీయ విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు మరిన్ని అత్యుత్తమ మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటు ఎంతో మంది విద్యార్థులు 90 శాతంకు పైగా ఉత్తమ మార్కులతో అత్యుత్తమ ఉత్తీర్ణత శాతంతో రికార్డు సృష్టించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను డీఈఓ అశోక్, కాకతీయ డైరెక్టర్లు అభినందించారు.

### రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలు

ద్వితీయ సంవత్సరంలో ఎం మృదుల ఎంపిసి 996 స్టేట్ మొదటి, తుబా ఫాతిమా బైపిసి 993 స్టేట్ నాల్గవ ర్యాంకు, కావ్యశ్రీ ఎంపిసి 993 స్టేట్ నాల్గవ, హనీయా ఉమే మా బైపిసి 991 నాల్గవ, వై గౌతమి ఎంపిసి 991, 6వ మొదటి సంవత్సరంలో బి.మనోజ్ఞ ఎంపిసి 468 స్టేట్ 2వ, ఆర్.అక్షిత ఎంపిసి 468 స్టేట్ 2వ, భవాని ఎంపిసి 467 స్టేట్ 3వ, సాకేత్ ఎంపిసి 467 స్టేట్ 3వ, ఇఫ్రా మహిన్ ఎంపీసీ 467 రాష్ట్ర 3వ, శ్రీనిత్య 467 స్టేట్ 3వ ర్యాంకుతో పాటు మరెన్నో స్టేట్ ర్యాంకులు సాధించారు.

## వర్షాకాలానికి ముందే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** వర్షాకాలం ప్రారంభానికి ముందే లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సిర్పూర్ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సూచించారు. కాగజ్ నగర్ మండలంలోని ఈజ్గాం గ్రామంలో సిరిశెట్టి పద్మ, ఎల్లాగౌడ్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసుకుంటే వర్షాకాలంలో ఇబ్బందులు ఉండవని తెలిపారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం, మంగళపర్తి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం రోజు ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయ్యానని మనస్తవం చెంది విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళపర్తి గ్రామానికి చెందిన చాకలి సాయిలు నాగమణి దంపతుల కుమారుడు సాయిరాం (17) హైదరాబాద్ బోయిన్పల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయగా ఆదివారం విడుదలైన ఫలితాలలో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యానని ఒత్తిడిని తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడు. తెలిసిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు మనస్థాపానికి గురయ్యారు.



